తెలంగాణ
ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 01 | బుధవారం | 11 - 11 - 2026 | ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి | పేజిలు : 1

వ్యవసాయ మోటార్ల దొంగల ముఠా అరెస్ట్

నలుగురు దొంగలను అరెస్టు చేసిన మోత్కూరు పోలీసులు

మీడియాకు వివరాలు వెల్లడించిన రామన్నపేట సీఐ రవి





నాలుగు సెల్‌ఫోన్లు, దొంగతనాలకు వాడిన పరికరాలను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. నిందితులు ఎరిగా కారులో తిరుగుతూ దొంగతనం చేసే చోట ఉదయం రెక్కీ నిర్వహించి రాత్రిపూట దొంగతనం చేస్తున్నారని, దొంగతనం చేసిన మోటార్లను పాత ఇనుప సామాను దుకాణాల్లో అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. మోత్కూరుతో పాటు నిందితులు గతంలో తిరుమలగిరి, అడ్డగూడూరు, లింగాల ఘనపురం మండలాల్లో కూడా దొంగతనాలకు పాల్పడగా ఆయా పోలీస్ స్టేషన్లలో వారిపై కేసులు కూడా ఉన్నాయన్నారు. నలుగురు దొంగలను రామన్నపేట కోర్టులో రిమాండ్ చేస్తామని చెప్పారు. దొంగలను చాకచక్యంగా పట్టుకుని కేసును ఛేదించిన మోత్కూరు ఎస్ఐ సతీష్‌కుమార్, కానిస్టేబుళ్లు నవీన్, శివ, రవి, ఆసిఫ్, అఖిల్, ప్రవీణ్‌లను సీఐ రవి అభినందించి వారికి నగదు బహుమతి అందజేశారు. ఈ సమావేశంలో తిరుమలగిరి ఎస్ఐ వెంకట్ రెడ్డి, ఏఎస్ఐలు వెంకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

- 18 మోటార్లు, ఓ కారు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం
- గతంలో మూడు పోలీస్ స్టేషన్లలో దొంగలపై కేసులు
- మీడియా ఎదుట దొంగలను ప్రవేశపెట్టిన రామన్నపేట సీఐ
- దొంగలను పట్టుకున్న మోత్కూర్ ఎస్సై, సిబ్బందిని అభినంది రివార్డ్స్ అందజేసిన రామన్నపేట సీఐ రవి

ప్రజావారధి/మోత్కూరు

వ్యవసాయ బావుల వద్ద బోరు మోటార్లు దొంగతనం చేస్తున్న దొంగల ముఠాను మోత్కూర్ పోలీసులు అరెస్టు చేశారు. నలుగురు దొంగల ముఠాను అరెస్టు చేసిన పోలీసులు బుధవారం మోత్కూర్ పోలీస్ స్టేషన్ లో రామన్నపేట సీఐ మొలుగూరి రవి మీడియా ఎదుట దొంగలను ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు. సుమారు వారం రోజుల క్రితం మోత్కూరు బిక్కేరు వాగులో ఆరుగురు రైతుల వ్యవసాయ మోటార్లు చోరీకి గురయ్యాయి. రైతుల ఫిర్యాదుతో విచారణ ప్రారంభించిన మోత్కూర్ ఎస్ఐ సతీష్ కుమార్ దొంగలను పట్టుకోవడానికి ఆరుగురు సిబ్బందితో టీం ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, ఫోన్ నెట్ వర్క్ ఆధారంగా పోలీస్ సిబ్బంది గాలింపు చేపట్టగా మోత్కూర్ మండలం అనాజీపురం చౌరస్తాలో కారులో అనుమానాస్పద స్థితిలో వెళ్తున్న సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం ఆదర్శనగర్‌కు చెందిన ఓర్సు నాగరాజు, తిరుమలగిరికి చెందిన రావని రమేష్, రాపాని శ్రీను, యాదాద్రి జిల్లా భువనగిరి మండలం కేసారం గ్రామానికి చెందిన పల్లపు మహేందర్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా మోత్కూరులో మోటార్ల దొంగతనంతో పాటు మరికొన్ని చోట్ల కూడా చోరీలకు పాల్పడినట్టు అంగీకరించారన్నారు. వారి నుంచి సుమారు రూ.2 లక్షల విలువైన 18 వ్యవసాయ మోటార్లు, ఓ కారు,



